# మనకు ఇవ్వబడిన అవకాశము

## పాఠము - 21

క్రీస్తు తన సంఘమును స్థాపించునపుడు, అపోస్తలుల కార్యములు 2 నందు వ్రాయబడినట్లు, "రక్షణ పొందుటకు మేమెమి చేయవలెను?" అను ప్రశ్న మొదటి సారిగా యూదులు పేతురును అడిగారు. దాని పూర్తి సారాంశమును చదువుటలో మనకు ఎంతో ప్రోత్సాహము కలుగును.

"పెంతెకోస్తను పండుగదినము వచ్చినప్పుడు అందరు ఒకచోట కూడియుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొకధ్వని ఆకాశము నుండి అకస్మాత్తుగా, వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను (వ. 1-2) . . . ఈ శబ్దము కలుగగా జనులు గుంపులుగా కూడివచ్చి (వ 6ఎ) . . . అయితే పేతురు ఆ పదునొకరితో కూడ లేచి నిలిచి బిగ్గరగా వారితో ఇట్లనెను (వ 14ఎ) . . . . ఇశ్రాయేలువారలారా, యీ మాటలు వినుడి దేవుడు నజరేయుడగు యేసుచేత అద్భుతములను మహత్కార్యములను సూచకక్రియలను మీ మధ్యను చేయించి, ఆయనను తన వలన మెప్పుపొందినవానిగా మీకు కనబరచెను. ఇది మీరే యెరుగుదురు. దేవుడు నిశ్చయించిన సంకల్పమును ఆయన భవిష్యత్ జ్ఞానమును అనుసరించి అప్పగించబడిన యీయనను మీరు దుష్టులచేత సిలువ వేయించి చంపితిరి. మరణము ఆయనను బంధించి యుంచుట అసాధ్యము గనుక దేవుడు మరణవేదనలు తొలగించి ఆయనను లేపెను (వ. 22-24). . . మీరు సిలువవేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను. వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడుగగా పేతురు మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు తనయొద్దకు పిలిచిన వారికందరికిని చెందునని వారితో చెప్పెను (వ 36-39) . . . కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి. ఆ దినమందు ఇంచుమించు మూడు వేల

మంది చేర్చబడిరి. (వ 41) " . . . మీరు అపొస్తలులు బోధయందును సహవాసమందును, రొట్టె విరుచటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి. అప్పుడు ప్రతివానికి భయము కలిగెను. మరియు అనేక మహత్కార్యములను, సూచకక్రియలును అపొస్తలుల ద్వారా జరిగెను. (వ 42-43).

మనందరకు కూడా ఇలాంటి అవకాశము ఇప్పుడు ఉన్నది. ఇలాంటి అవకాశము కలిగించు క్రీస్తు యొక్క సమాధాన సందేశమును మనము అంగీకరిస్తామా లేదా తిరస్కరిస్తామా? అప్పుడు కొందరు ఆ సందేశమును తిరస్కరించారు, కాని 3000 మంది దానిని అంగీకరించారు, వాక్యమును అనుసరించి ~~ఈ~~లాగు నడచుకొన్నారు :

- వారు సువార్తను విన్నారు - అనగా క్రీస్తు శిలువ వేయబడ్డాడు, మరణించి సమాధిచేయబడ్డాడు, తిరిగిలేచాడు మరియు తండ్రి యొద్దకు ఎక్కివెళ్ళాడు.

- వారు హృదయములలో నొచ్చుకొన్నారు.

- "మేమేమి చేయవలెను?" అని అడిగారు.

- సువార్త సందేశమును అంగీకరించినారు.

a. మారు మనస్సు పొందారు

b. వారి పాపముల క్షమాపన కొరకు యేసు నామమునందు బాప్తీస్మము (ముంచడము) పొందారు.

- పరిశుద్ధాత్మ వరమును పొందారు

- మూడువేల మంది యేసు యొక్క శిష్యుల సంఖ్యతో చేర్చబడ్డారు.

- వారందరు వీటియందు ఎడతెగక ఉండివారు.

1. అపోస్తులుల బోధయందు
2. సహవాసము నందు
3. రొట్టెవిరచుట యందు
4. ప్రార్థన యందు
5. కానుకలిచ్చుటయందు

వినిన వారందరు ఒక తీర్మానము తీసుకొనారన్న విషయమును మనము ఇక్కడ గమనించవలయును. ఆ నిర్ణయము అనగా సమాధాన సువార్త సందేశమును అంగీకరించడము కావచ్చు లేక తిరస్కరించడము అను వాటిలో ఏదో ఒకటి

కావచ్చును. ఈ సమాధాన సువార్త సందేశమును వినుటకు మనకు నేడు అనేక మార్గములున్నవి. కొందరు ఆశక్తి కలిగి బైబిలును చదవడము ద్వారా లేదా మరొకరి సహాయముతో బైబిలును పరిశీలించడము ద్వారా లేదా ఇంటర్నెట్, పత్రికలు, బైబిలు తరగతులు మొదలగు మార్గములు ద్వారా సువార్త సందేశమును తెలుసుకొన గలుగుచున్నారు. క్రీస్తు సువార్త సందేశము వినిన వారు లేదా శిష్యులుగా అనుసరించువారు, రక్షణ పొందునంతటి విశ్వాసము వారిలో కలిగినప్పుడు వారు నీటిలో ముంచడము ద్వారా బాప్తీస్మము పొంది వారి పాపములకు క్షమాపణ పొందు అవకాశమును దేవుడు కలిగించుచున్నాడు.

## ప్రశ్నలు :

1. సమాధాన సందేశమంటే ఏమిటి?

   a. .............. క్రీస్తు యొక్క మరణము b. .............. క్రీస్తు సమాధి

   c. .............. క్రీస్తు పునరుత్థానము d.............. క్రీస్తు తిరిగి పరలోకమునకెళ్ళుట

   e. .............. పైవన్నీ f............... ఇవి ఏవీ కావు

2. వినిన వారందరు ఏమిచేసారు?

   a. .............. సందేశమును అంగీకరించారు

   b. .............. సందేశమును తిరస్కరించారు

   c. .............. ఏదో ఒక నిర్ణయమును తీసుకొన్నారు

3. సందేశమును అంగీకరించిన వారు?

   a. .............. మారుమనస్సు పొందారు. b. .............. బాప్తీస్మము పొందారు.

   c. .............. పరిశుద్ధాత్మ వరము పొందారు d. .............. పైవన్నీ

4. అంగీకరించిన వారందరు వీటియందు కొనసాగినారు.

   a. .............. యేసును బోధను గూర్చి ఎక్కువగా నేర్చుకొంటున్నారు.

   b. .............. వారి పాత పనులు, స్నేహితులతో తిరిగి కలిసిపోయారు.

   c. .............. క్రీస్తును అంగీకరించిన వారితో కలసి రొట్టెవిరచుచున్నారు

   d. .............. పై వన్నీ e. .............. A & C f. .............. B & C

5. సువార్త సందేశము అందరికి అందుబాటులో ఉన్నది?

   a. .............. అవును b. .............. కాదు

# ఒక క్రొత్త సృష్టి

## పాటము - 22

"కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను" 2 కొరింథి. 5:17

**మరణము-ప్రాచీన పాప స్వభావము** (శరీరము లేదా భూసంబంధమైన మనుష్యుడు)

"కావున మునుపటి ప్రవర్త విషయములోనైతే, మోసకరమైన దురాశవలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదలుకొని . . . ఎఫెస్సీ. 4:22

"మేము మోసగాండ్రమై నట్లుండియు సత్యవంతులము; తెలియబడని వారమైనట్లుండియు బాగుగ తెలియబడినవారము; చనిపోవుచున్న వారమైనట్లుండియు ఇదిగో బ్రదుకుచున్న వారము; శిక్షింపబడిన వారమైనట్లుండియు చంపబడిన వారము; దుఃఖపడిన వారమైనట్లుండియు ఎల్లప్పుడు సంతోషించువారము; దరిద్రులమైనట్లుండియు అనేకులకు ఐశ్వర్యము కలిగించు వారము; ఏమియు లేనివారమైనట్లుండియు సమస్తమును కలిగినవారము. ఓ కొరింథయులారా, అరమరలేకుండ మీతో మాట లాడుచున్నాను. మా హృదయము విశాలపరచబడియున్నది. 2 కొరింథి. 6:9-10.

"ఎందుకనగా మనము కూడ మునుపు అవివేకులమును అవిధేయులమును మోసపోయిన వారమును నానావిధములైన దురాశలకును భోగములకును దాసులమునైయుండి, దుష్టత్వమునందును అసూయ యందును కాలముగడుపుచు అసహ్యులమై యొకని నొకడు ద్వేషించుచు ఉంటిమి. కావున మనము మునుపు అన్యజనులమై, దేవునికి దూరస్తులమైన పాపులముగా ఇలాంటి శరీర కార్యములను కలిగియున్నాము. అవేవనగా . . . జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతులు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటిని గూర్చి నేనుమునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను (గలతి. 5:19-21). కావున మన పాపములచేతను అపరాధములచేతను

మనము చచ్చిన వారమై యుండగా ఆయన క్రీస్తుతో కూడ మనలను బ్రతికించెను.

**సమాధి** (పాప శరీరమునకు)

అలాంటి పాపపు మనిషిని సమాధిచేసి క్రొత్త మనిషిగా మనము మారవలసియున్నది. ఒక విత్తనము భూమిలో విత్తబడిన తర్వాత అందులో నుండి ఒక క్రొత్త మొక్క ఏలాగు మొలుచునో - అలాగుననే పాపము కలిగిన మనుష్యుడు వాక్యమును ఒప్పుకొని, క్రీస్తు మరణములో బాప్తీస్మము నందు పాతిపెట్టబడును మరియు అందులో నుండి ఒక క్రొత్త ఆత్మీయ మనుష్యుడు నూతన జీవముతో జన్మించును. అనగా క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి (రోమా. 6:3-4).

కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను; 2 కొరింథి. 5:17.

క్రొత్త సృష్టి పొందుటయే గాని సున్నతి పొందుటయందేమియు లేదు, పొందకపోవుటయందేమియు లేదు. గలతీ. 6:15

**పునరుత్థానము** (ఒక క్రొత్త సృష్టి అనగా ఆత్మీయ మనుషుడు)

మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు. ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే. అది క్రియలవలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడినవారమై ఆయన చేసిన పనియైయున్నాము. ఎఫెస్సీ. 2:8-10.

కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశవలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదలుకొని మీ చిత్తవృత్తియందు నూతన పరచబడినవారై, నీతియు యథార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీనస్వభావమును ధరించుకొనవలెను. ఎఫెస్సీ. 4:22-24

మీరు పరత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించినవాని

పోలికచొప్పున నూతన పరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొనియున్నారు. కొలస్సీ. 3:10

నేను చెప్పునదేమనగా ఆత్మానుసారముగా నడుచుకొనుడి, అప్పుడు మీరు శరీరేచ్ఛను నెరవేర్చరు. శరీరము ఆత్మకును ఆత్మ శరీరమునకును విరోధముగా అపేక్షించును. ఇవి యొకదానికొకటి వ్యతిరేకముగా ఉన్నవి గనుక మీరేవిచేయ నిచ్ఛయింతురో వాటిని చేయకుందురు. గలతి. 5:16-17;కొలస్సి.3:17;గలతి. 5:22-26

## అనుదిన జీవితము

కాబట్టి, మీరు సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగినవారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను, నడుచుకొనవలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఎఫెస్సీ. 4:1-3

కాబట్టి అన్యజనులు నడుచుకొనునట్లు మీరికమీదట నడుచుకొనవలదని ప్రభువునందు సాక్ష్యమిచ్చుచున్నాను. వారైతే అంధకారమైన మనస్సుగలవారై, తమ హృదయ కాఠిన్యమువలన తమలోనున్న అజ్ఞానము చేత దేవుని వలన కలుగు జీవములోనుండి వేరుపరచుబడినవారై, తమ మనస్సునకు కలిగినక వ్యర్థత అనుసరించి నడుచుకొనుచున్నారు. వారి సిగ్గులేనివారైయుండి నానావిధములైన అపవిత్రతను అత్యాశతో జరిగించుటకు తమ్మునుతామే కాముకత్వమునకు అప్పగించుకొనిరి. ఎఫెస్సీ. 4:17-19.

క్రొత్త సృష్టిచేత అనుదినము జీవించుటకు ఎఫెస్సీ. 4,5 మరియు 6 నందు తెలుపబడిన లేఖన సంగతులు గమనించుము :

- నీ మనస్సు యొక్క వైఖరులలో క్రొత్తదనము కలిగియుండుము
- ప్రాచీన తప్పుడు స్వాభావమును విడిచి నీ పొరుగువాని యెడల నిజము మాట్లాడుము.
- నీ కోపముతో పాపము చేయకుము.
- సూర్యుడస్తమించు వరకు నీ కోపమును నిలువనియ్యకుము.
- దొంగలించవద్దు. పని చేయుము.

- నీ నోటి నుండి అభ్యంతరమైనదేదియు రానియ్యకుము.
- ప్రతికారము, ద్వేషము, పోట్లాటలు, అసూయ మరియు ప్రతివిధమైన దుష్కార్యమునకు దూరముగా నుండుము.
- దయ మరియు జాలి కలిగియుండుము
- క్రీస్తు మనలను క్షమించినలాగున, ఒకరినొకరు క్షమించుకొనుము
- ప్రేమ కలిగి జీవించుము
- మీలో ఈలాంటివి లేకుండా చూచుకొనము: కాముకత్వము, అవినీతి, అత్యాశ, అసభ్యము, మూర్ఖపు హాస్యోక్తి, అల్లరిమాటలు
- అవినీతి, అన్యాయము, అత్యాశ కలిగిన వారికి దేవుని రాజ్యములో ప్రవేశములేదు.
- త్రాగుబోతుగా ఉండకుము
- ఆత్మ కలిగియుండుము.
- ఒకనితో నొకడు కీర్తనలు, పాటలు మరియు ఆత్మ సంబంధమైన పాటలతో హెచ్చరించుము.
- నీ హృదయమునందు ప్రభుని గూర్చి పాడుము.
- ఎల్లప్పుడు తండ్రికి కృతజ్ఞత కలిగియుండుము.
- క్రీస్తునకువలే ఒకనినొకడు గౌరవించుకొనుము.
- భార్యలారా, ప్రభువునకు వలే మీ సొంతపురుషులకు లోబడియుండుడి.
- పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి. క్రీస్తు కూడ సంఘమును ప్రేమించి, దాని కొరకు తన్ను అప్పగించుకొనెను.
- పిల్లలారా, ప్రభువునందు మీ తల్లిదండ్రులకు విధేయులైయుండుడి.
- నీ తండ్రి తల్లిని సన్మానింపుము.
- తండ్రులారా, మీ పిల్లలకు కోపము రేపకము.
- దాసులారా, యథార్థమైన హృదయముతో భయముతోను మీ యజమానులైనవారికి విధేయులై యుండుడి.
- యజమానులారా, మీకును వారికిని యజమానుడైనవాడు పరలోక మందున్నాడనియు, ఆయనకు పక్షపాతము లేదనియు ఎరిగి, వారిని

బెదిరించుట మాని, వారి యెడల ప్రవర్తించుడి. తీతు 3:1-2

- అధిపతులకును అధికారులకును లోబడి విధేయులుగా ఉండవలెననియు, ప్రతి సత్కార్యము చేయుటకు సిద్ధపడియుండవలెననియు, మనుష్యులందరియెడల సంపూర్ణమైన సాత్వికమును కనుపరచుచు, ఎవనిని దూషింపక, జగమాడనివారును శాంతులునైయుండవలెననియు, వారికి జ్ఞాపకము చేయుము.

ప్రశ్నలు :

1. క్రీస్తు నొద్దకు వచ్చిన ఒక వ్యక్తి ఒక క్రొత్త సృష్టిగా మారును ఎందుకనగా?
   a. ............. దేవుడు అద్భుతముగా ఒకని జీవితమును మార్చును
   b. ............. మనుష్యుడు తనకు తానే ఒక మంచి వ్యక్తిగా మారును.
   c. ............. బాప్తీస్మము ద్వారా పాపములు కడుగుకొనును.

2. దేవుని కృప, క్రీస్తు పాపమునకు పరిపూర్ణబలి, అందరికి ఉచితము అనుగ్రహించబడినది కాని దానిని అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు స్వేచ్ఛకలిగి తనలోని నమ్మకము మీద ఆధారపడియుండును.
   a. ............. అవును b. ............. కాదు

3. ఒక వ్యక్తి సత్యమైనది, పరిపూర్ణమైనది మరియు న్యాయమైన వాటిని సున్నితముగా కోల్పోవచ్చును?
   a. ............. అవును b. ............. కాదు

4. ఒక క్రొత్త క్రైస్తవుడు, పాపములో మరణించి, సమాధిచేయబడి మరియు నూతన జీవితముతో క్రొత్త సృష్టిగా లేపబడిన తర్వాత కూడా మునుపటివలే మరలా జీవించును
   a. ............. అవును b. ............. కాదు

5. వారి ?
   a. ............. అవును b. ............. కాదు

# క్రీస్తునందుండుట వలన ప్రయోజనములు

## పాటము - 23

దేవుని ఎడల తిరుగబడే స్థితి నుండి క్రమలో నీతిమంతులుగా మారే స్థితిలోనికి మనలను మార్చుకోవడానికి అవసరమైన సంగతులను ముందు పాటములలో చెప్పబడినవి. క్రీస్తు మరణ, సమాధి మరియు పునరుత్థాన సువార్తను మనము నమ్మాలి. ఆయనలో ఉండుటకు, ఆయన యందు లేదా ఆయన ద్వారా మనము విడుదల పొంది దేవునితో సమాధానము పడుటకు ఆ సువార్త సందేశమునకు మనము లోబడాలి.

“ఎట్లనగా తన ప్రియునియందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్తప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును నిరోధషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను, దేవుని కృపామహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది. కాలము సంపూర్ణమైనప్పుడు జరుగవలసిన ఏర్పాటునుబట్టి, ఆయన తన దయాసంకల్పముచొప్పున తన చిత్తమును గూర్చిన మర్మమును మనకు తెలియజేసి, మనకు సంపూర్ణమైన జ్ఞానవివేచన కలుగుటకు, ఆ కృపను మన యెడల విస్తరింపజేసెను. ఆ సంకల్పమునుబట్టి ఆయన పరలోకములో ఉన్నవేగాని, భూమి మీద ఉన్నవేగాని, సమస్తమును క్రీస్తునందు ఏకముగా సమకూర్చవలెనని తనలో తాను నిర్ణయించుకొనెను” ఎఫెస్సీ.1:4-10. కనుక క్రీస్తు ద్వారా మనము దేవునితో సమాధానపడగలము.

“క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది; ఏలగనగా అందరి కొరకు ఒకడు మృతిపొందెను గనుక అందరును మృతిపొందిరనియు, జీవించువారిక మీదట తమ కొరకు కాక, తమ నిమిత్తము మృతిపొంది తిరిగి లేచినవానికొరకే జీవించుటకు ఆయన అందరికొరకు మృతిపొందెననియు నిశ్చయించు

కొనుచున్నాము. కావున ఇకమీదట మేము శరీర రీతిగా ఎవనినైనను ఎరుగము; మేము క్రీస్తును శరీర రీతిగా ఎరిగియుండినను ఇకమీదట ఆయనను ఆలాగు ఎరుగము. కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను. సమస్తమును దేవుని వలననైనవి; ఆయన మనలను క్రీస్తు ద్వారా తనతో సమాధానపరచుకొని, ఆ సమాధానపరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను. అదేమనగా, దేవుడు వారి అపరాధములను వారి మీద మోపక క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు, ఆ సమాధానవాక్యమును మాకు అప్పగించెను" 2 కొరింథి. 5:14-19.

''ఆలాగైన ఏమందుము? కృప విస్తరింపవలెనని పాప మందు నిలిచియుందుమా? అట్లనరాదు. పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఏలాగు దానిలో జీవించుదుము? క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణముయొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైన యెడల, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగల వారమైయుందుము. ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడ సిలువవేయబడెనని యెరుగుదుము. చనిపోయినవాడు పాపవిముక్తుడని తీర్పు పొందియున్నాడు" రోమా. 6:1-7

"ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును. అనగా ఈ లోకసంబంధమైన మూలపాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వజ్ఞానముచేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి. ఏలయనగా దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది; మరియు ఆయన యందు మీరును సంపూర్ణులై యున్నారు; ఆయన సమస్త ప్రధానులకును అధికారులకును శిరస్సైయున్నాడు; మీరును క్రీస్తు సున్నతియందు, శరీరేచ్ఛలతో కూడిన స్వభావమును విసర్జించి ఆయన యందు

చేతులతో చేయబడని సున్నతి పొందితిరి. మీరు బాప్తిస్మ మందు ఆయనతో కూడ పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి" కొలస్సీ. 2:8-12

మనము దేవునితో క్రీస్తుద్వారా సమాధానపరచబడినట్లైతే మనము దేవుని ఎదుట నిలబడినపుడు, యేసు మన పక్షమున న్యాయవాదిగా నిలబడును.

## ప్రశ్నలు :

1. ఒకడు తన ప్రాచీన స్వభావమును క్రీస్తుతో శిలువ వేసినపుడు, అతడు పాపం నందు మరణం వలన క్రీస్తుతో కలుపబడి. నిత్యజీవము వాగ్దానము పొంది, ఆయన పునరుత్థానములో ఐక్యపరచబడుచున్నాడు?
   a. ............. అవును    b. ............. కాదు

2. విడుదల ఎక్కడ కనుగొనగలము?
   a. ............. క్రీస్తునందున్న విశ్వాసములో మాత్రమే
   b. ............. విడుదల కొరకు ప్రార్థన చేసి అడగడము
   c. ............. క్రీస్తు రక్తము నందు

3. మనము క్రీస్తునందు ఉండుట వలన ప్రయోజనమేమి?
   a. ............. పాప క్షమాపణ కలుగును.
   b. ............. నిత్యజీవము కలుగును.
   c. ............. ఆశీర్వాదములు కలుగును
   d. ............. పైవన్నీ.

4. పాపమందు చనిపోయి, బాప్తీస్మమునందు పాతిపెట్టబడి మరియు ఒక నూతన జీవము పొందుటకు లేపబడినవారు క్రీస్తుతో ఐక్యముగలవారు.
   a. ............. అవును    b. ............. కాదు

5. సర్వ సంపూర్ణత ఎక్కడ ఉన్నది?
   a. ............. క్రీస్తు    b. ............. అపోస్తలులు

# కోరికలచేత మ్రింగివేయబడుట

## పాఠము - 24

నమ్మువానికి రక్షణ కలుగజేయు దేవుని శక్తి అని సువార్తను గూర్చి పౌలు రోమా పత్రికలో చెప్పాడు (1:16). దేవుని వాక్యమును చదివి, అర్థము చేసుకోవడము వలన లేదా వినుట వలన విశ్వాసము కలుగును (10:17). మనము దేవుని వాక్యమునకు లోబడినపుడు, పాపము చేయుటయందు మరణించాము. ". . . పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఏలాగు దానిలో జీవించుదుము? క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి" రోమా. 5:2-4.

విత్తన శాస్త్రమును గూర్చిన కథ ఇది. ఒక విత్తనము మహా వృక్షముగా మారుటకు ముందు అది నాటబడాలి, తర్వాత మొలకెత్తాలి, మట్టిలోనుండి మొక్కగా పైకిరావాలి, అప్పుడు అది మహావృక్షముగా పెరుగును. అది వృక్షముగా పెరుగునప్పుడు, అనేక కష్టములను ఎదుర్కొనును; ఉదాహరణకు తుఫాను, వరదలు, కరువు, అగ్ని, వ్యాధులు, కీటకాలు, పక్షులు, జంతువులు, మరియు మానవుల నుండి ఎదురైయ్యే కష్టములు, వాటి వలన కొన్ని చెట్లు దెబ్బతినకపోవచ్చు, కొన్ని పెరగక ఆగిపోవచ్చు, కొన్ని విరిగి పడిపోవచ్చు, తినివేయబడవచ్చు లేదా పెరుగుదల లేక వికసించకపోవచ్చు మరియు కొన్ని చనిపోవచ్చు.  చెట్లవలెనే, బాధాకరమైన విషయాలు క్రైస్తవునికి జరుగవచ్చు. వాటి వలన వారు కూడా పెరగకుండా క్రింద పడిపోవచ్చు. తొక్కబడవచ్చు వికసించకుండా మరియు క్రింది లేఖనాలలో చెప్పబడినట్లుగా చనిపోవడమూ జరుగవచ్చు.

"నిబ్బరమైన బుద్ధి గలవారై మెలకువగా ఉండుడి; మీ విరోధియైన అపవాది గర్జించు సింహమువలె ఎవరిని మింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు. లోకమందున్న మీ సహోదరులయందు  ఈ విధమైన శ్రమలే నెరవేరుచున్నవని యెరిగి,  విశ్వాసమందు స్థిరులై వానిని ఎదిరించుడి. తన నిత్యమహిమకు క్రీస్తునందు

మిమ్మును పిలిచిన సర్వకృపా నిధియగు దేవుడు, కొంచెము కాలము మీరు శ్రమపడిన పిమ్మట, తానే మిమ్మును పూర్ణులనుగా చేసి స్థిరపరచి బలపరచును" 1 పేతురు 1:5-10

"మరియు గతకాల మందు దేవునికి దూరస్థులము. మీ దుష్క్రియల వలన మీ మనస్సులో విరోధ భావము గలవారునై యుండిన మిమ్మును కూడ తన సన్నిధిని పరిశుద్ధులుగాను, నిర్దోషులుగాను, నిరపరాధులుగాను నిలువబెట్టుటకు ఆయన మాంసయుక్తమైన దేహమందు మరణమువలన ఇప్పుడు మిమ్మును సమాధాన పరచెను. పునాది మీద కట్టబడినవారై స్థిరముగా ఉండి, మీరు విన్నట్టియు, ఆకాశము క్రింద ఉన్న సమస్త సృష్టికి ప్రకటింపబడినట్టియు ఈ సువార్తన వలన కలుగు నిరీక్షణ నుండి తొలగిపోక, విశ్వాసమందు నిలిచి యుండినయెడల ఇది మీకు కలుగును, పౌలను నేను ఆ సువార్తకు పరిచారకుడనైతిని" కొలస్సి. 1:21-23

ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును, అనగా ఈ లోకసంబంధమైన మూలపాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వ జ్ఞానముచేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైనక ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి" కొలస్సీ. 2:8

"అతి వినయాసక్తుడై దేవదూతారాధనయందు ఇచ్ఛకలిగి, తాను చూచినవాటిని గూర్చి గొప్పగా చెప్పుకొనుచు తన శరీరసంబంధమైన మనస్సు వలన ఊరక ఉప్పొంగుచు, శిరస్సును హత్తుకొనని వాడెవడును మీ బహుమానమును అపహరింపనియ్యకుడి; ఆ శిరస్సుమూలముగా సర్వశరీరము కీళ్లచేతను నరముల చేతను పోషింపబడి అతుకబడినదై. దేవునివలన కలుగు వృద్ధితో అభివృద్ధి పొందుచున్నది" కొలస్సీ. 2:18-19

ఈ సువార్త సర్వలోకములో ఫలించుచు, వ్యాపించుచున్నట్టుగా మీరు దేవుని కృపను గూర్చి విని సత్యముగా గ్రహించిన నాటనుండి మీలో సయితము ఫలించుచు వ్యాపించుచన్నది. ఎపఫ్రా అను మా ప్రియుడైన తోడి దాసునివలన మీరు ఈ సంగతులను నేర్చుకొంటిరి" కొలస్సి. 1:6-7

"అట్టి మనస్సాక్షిని కొందరు త్రోసివేసి, విశ్వాసవిషయమై ఓడ బద్దలై పోయినవారివలె చెడియున్నారు. వారిలో హుమెనైయును అలెక్సంద్రును ఉన్నారు;

మీరు దూషింపకునిడ శిక్షింపబడుటకై వీరిని సాతానుకు అప్పగించితిని" 1 తిమో. 1:19-20.

"అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికులు వేషధారణవలన మోసపరచు ఆత్మలయందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు. ఆ అబద్ధికులు, వాత వేయబడిన మనస్సాక్షిగలవారై, వివాహము నిషేధించుచు, సత్యవిషయమైన అనుభవజ్ఞానమునుగల విశ్వాసులు కృతజ్ఞతాస్తుతులు చెల్లించిపుచ్చుకొనునిమిత్తము దేవుడు సృజించిన ఆహార వస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పుచుందురు" 1 తిమో. 4:1-3

"ఎందుకనగా ధనాపేక్షసమస్తమైన కీడులకు మూలము; కొందరు దానిని ఆశించి విశ్వాసము నుండి తొలగిపోయి నానాబాధలతో తమ్మును తామే పొడుచుకొనిరి" 1 తిమోతి 6:10.

"ఓ తిమోతి, నీకు అప్పగింపబడినదానిని కాపాడి, అప విత్రమైన వట్టి మాటలకును, జ్ఞానమని అబద్ధముగా చెప్పబడిన విపరీత, వాదములకును దూరముగా ఉండుము. ఆ విషయములో ప్రవీణులమని కొందరనుకొని విశ్వాసవిషయము తప్పిపోయిరి. కృప మీకు తోడైయుండునుగాక!" 1 తిమోతి 6:20-21

"అపవిత్రమైన వట్టి మాటలకు విముఖుడవై యుండుము. అట్టి మాటలాడువారు మరి యెక్కువగా భక్తిహీనులగుదురు. కొరుకుపుండు ప్రాకినట్టు వారి మాటలు ప్రాకును, వారిలో హుమెనైయును ఫిలేతును ఉన్నారు. వారు పునరుత్థానమును గతించెనని చెప్పుచు సత్యము విషయము తప్పిపోయి, కొందరి విశ్వాసమును చెరుపుచున్నారు" 2 తిమోతి 2:16-18

"దేమా యిహలోకమును స్నేహించి నన్ను విడిచి థెస్సలోనీకకు వెళ్లెను, క్రేస్కే గలతీయకును తీతు దల్మతియకును వెళ్ళిరి" 2 తిమో. 4:10

"అనేకులు విశేషముగా సున్నతి సంబంధులును, అవిధేయులును వదరుబోతులును మోసపుచ్చువారునైయున్నారు. వారి నోళ్ళను మూయింపవలెను. అట్టివారు ఉపదేశింపకూడనివాటిని దుర్లాభము కొరకు ఉపదేశించుచు, కుటుంబములకు కుటుంబములనే పాడుచేయుచున్నారు". తీతు 1:10-11

"క్రీస్తు కృపను బట్టి మిమ్మును పిలిచినవానిని విడిచి, భిన్నమైన సువార్తతట్టుకు మీరింత త్వరగా తిరిగిపోవుట చూడగా నాకాశ్చర్యమగుచున్నది" గలతి. 1:6

మనము క్రీస్తునందు నీతిమంతులమని తీర్చబడుటకు వెదకుచుండగా మనము పాపులముగా కనబడినయెడల, ఆ పక్షమందు క్రీస్తు పాపమునకు పరిచారకుడాయెనా? అట్లనరాదు “గలతీ. 2:17

“నేను పడిన కష్టము వ్యర్థమైపోవునేమో అని మిమ్మును గూర్చి భయపడుచున్నాను” గలతి. 4:10-11; “మీరు బాగుగా పరుగెత్తుచుంటిరి, సత్యమునకు విధేయులు కాకుండ మిమ్మును ఎవడు అడ్డగించెను? గలతి. 5:7; “నా సహోదరులారా, క్రియలు లేనప్పుడు ఎవడైనను తనకు విశ్వాసము కలదని చెప్పిన యెడల ఏమి ప్రయోజనము? అట్టి విశ్వాసమతని రక్షింపగలదా? యాకోబు 2:14;“అలాగే విశ్వాసము క్రియలులేనిదైతే అది ఒంటిగా ఉండి మృతమైనదగును” యాకోబు 2:17

“అందువలన సహోదరులారా, మీ పిలుపును ఏర్పాటను నిశ్చయము చేసికొనుటకు మరి జాగ్రత్తపడుడి. మీరిట్టి క్రియలు చేయువారైతే ఎప్పుడును తొట్రిల్లరు” 2 పేతురు 1:10

“మరియు అబద్ధప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలెనే మీలోను అబద్ధ బోధకులుందురు. వీరు తమ్మును కొనిన ప్రభువును కూడ విసర్జించుచు, తమకుతామే శీఘ్రముగా నాశనము కలుగజేసికొనుచు, నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు” 2 పేతురు 2:1

“ప్రియులారా, మీరు ఈ సంగతులు ముందుగా తెలిసికొనియున్నారు గనుక మీరు నీతివిరోధులు తప్పుబోధవలన తొలగింపబడి, మీకు కలిగిన స్థిరమనస్సును విడిచిపోకుండ కాచుకొనియుండుడి” 2 పేతురు 3:17

“యేసుక్రీస్తు దాసుడును, యాకోబు సహోదరుడునైన యూదా, తండ్రియైన దేవునియందు ప్రేమింపబడి, యేసుక్రీస్తునందు భద్రము చేయబడి పిలువబడిన వారికి శుభమని చెప్పి వ్రాయునది. మీకు కనికరమును సమధానమును ప్రేమయు విస్తరించునుగాక” యూదా 1-2

“ఈ సంగతులన్నియు మీరు ముందటనే యెరిగి యున్నను, నేను మీకు జ్ఞాపకము చేయగోరుచున్న దేమనగా, ప్రభువు ఐగుప్తులోనుండి ప్రజలను రక్షించినను, వారిలో నమ్మకపోయినవారిని తరువాత నాశనము చేసెను. మరియు తమ ప్రధానత్వమును నిలుపుకొనక, తమ నివాసస్థలమును విడిచిన దేవదూతలను, మహాదినమున జరుగు తీర్పు వరకు కటికచీకటిలో నిత్యపాశములతో ఆయన

బంధించి భద్రము చేసెను. ఆ ప్రకారము సొదొమ గొమొఱ్ఱాలము వాటి చుట్టుపట్టనున్న పట్టణములును వీరివలెనో వ్యభిచారము చేయుచు, పర శరీరానుసారులైనందున నిత్యాగ్నిదండన అనుభవించుచు దృష్టాంతముగా ఉంచబడెను" యూదా 5-7.

ప్రశ్నలు :

1. క్రీస్తునందు పరిశుద్ధులుగా మరియు నిర్దోషులుగా ఉండి విశ్వాసములో కొనసాగకపోతే వారు ఏ మాత్రము పరిశుద్ధులుగా నిర్దోషులుగాను ఆయన ఎదుట నిలువబడరని పౌలు కొలస్సీయులకు వ్రాసాడు.

   a. ............. అవును   b. ............. కాదు

2. శిష్యుడైన థేమా, పౌలు యొక్క సహకారి, పౌలును విడిచి లోకములోనికి తిరిగి వెళ్ళాడు.

   a. ............. అవును   b. ............. కాదు

3. వారి యొక్క రక్షణను కాపాడు కొనుటకు వారు జాగ్రత్తగా ఉండాలని పేతురు క్రైస్తవులను హెచ్చరించాడు.

   a. ............. అవును   b. ............. కాదు

4. దేవదూతలు సహితము వేరుచేయబడి తీర్పుదినము వరకు కటిక చీకటిలో బంధించబడినవి.

   a. ............. అవును   b. ............. కాదు

5. ధనమును గూర్చిన ఆశవలన కొందరు విశ్వాసము నుండి తొలగిపోవుదురు.

   a. ............. అవును   b. ............. కాదు

# ఆత్మీయ వస్త్రము ధరించుట

## పాఠము - 25

సువార్తను విని, యేసు దేవుని కుమారుడని విశ్వసించిన వారు నీటిలో ముంచడము ద్వారా బాప్తీస్మము పొంది క్రీస్తుతో కూడా పాతిపెట్టబడి పాపముల కొరకు పరిపూర్ణ బలియైన క్రీస్తు శరీరముతో అనగా ఆయన స్థాపించిన సంఘముతో చేర్చబడ్డారు. "యేసుక్రీస్తునందు మీరందరు విశ్వాసమువలన దేవుని కుమారులై యున్నారు క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందిన మీరుందరు క్రీస్తును ధరించుకొని యున్నారు" గలతీ. 3:26-27

మనము ఆయన వంటి వారుగా మారడము ఎంతో అవసరము.

పరశుద్ధాత్మ ప్రేరణతో అపోస్తలులచే వ్రాయబడిన లేఖనములను గ్రంథమునందు మనము చదివి, వాటిని అర్థము చేసికొని నేర్చుకొనవలయును. మనము ఇప్పుడు సంఘముగా, అనగా పవిత్రపరచబడిన లేదా పాపము నుండి విధేయతకు పిలువబడినవారము, లేదా క్లుప్తముగా ఆయన శరీరముగా పిలువబడియున్నాము. అది మనము ధరించియున్న ఆత్మీయ వస్త్రములను బట్టి లేదా కలిగియున్న (భౌతికమైన వస్తువులు కాదని ఇక్కడ అర్థము) విషయములను బట్టి లోకము మనలను ఆయన శిష్యులనుగా గుర్తించును.

యూదుల నాయకులు యేసును ఇలా ప్రశ్నించారు. "బోధకుడా, ధర్మశాస్త్రములో ముఖ్యమైన ఆజ్ఞ ఏదని అడిగెను. అందుకాయననీ పూర్ణహృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింప వలెననునదియే. ఇది ముఖ్యమైనదియు మొదటిదియునైన ఆజ్ఞ. నిన్నువలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దానివంటిదే. ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమైయున్నవని అతనితో చెప్పెను" మత్త. 22:36-40. యేసు కూడా ఒక క్రొత్త ఆజ్ఞను గూర్చి యోహాను 13:34 నందు ఈలాగు చెప్పుచున్నాడు. "మీరు ఒకరి నొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞఇచ్చుచున్నాను; నేను మిమ్మును ప్రేమంచి నట్టే మీరును ఒకరి నొకరు ప్రేమింపవలెను".

మనుష్యుని మీద కాక దేవునిని ఆధారముచేసుకొన్న ప్రేమ కలిగిన జీవితము

ఎల్లప్పుడు సత్క్రియలను చేయుటకు చూచుకొనుము. అది అధికారము కంటేను, ధనము, హోదాకంటెను, సేవ చేయుటలోను ఆశక్తి కలిగియుండును. పౌలు కొలస్సీయులకు 3:12-17 (చదువుము) నందు ఒక మంచి పట్టిక ఇస్తున్నాడు.

గలతి. 5:22 నందు కూడా ఇలా వ్రాస్తున్నాడు. "అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము"

"కావున మునుపటి ప్రవర్త విషయములలోనైతే, మోసకరమైన దురాశవలన చెడిపోవు మీ ప్రాచీనస్వభావమును వదలుకొని మీ చిత్తవృత్తియందు నూతన పరచబడినవారై, నీతియు యాథార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీనస్వభావమును ధరించుకొనవలెను" ఎఫెసీ. 4:22-24.

గలతి. 5:19-21 నందు మనము చేయకూడని మరియు అలగువ్యవహరించకుండుటకు కొన్ని సంగతులను పట్టిక పరచుచున్నాడు. "శరీరకార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, బేధములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను".

చివరగా యోహాను ప్రకటన 21:8 నందు దీనిని గూర్చి స్పష్టముగా ఇలాగు చెప్పుచున్నాడు, "పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులందరును అగ్నిగంధకములతో మండు గుండములో పాలుపొందుదురు, ఇది రెండవ మరణము".

మనము వేటిని విసర్జించవలయునో మరియు వేటిని కలిగియుండవలయునో ఇలా చెప్పుచున్నాడు. "మనము ఒకరి కొకరము అవయవములై యున్నాము గనుక మీరు అబద్ధమాడుట మాని ప్రతివాడును తన పొరుగువానితో సత్యము మాటలాడవలెను. కోపపడుడి గాని పాపము చేయకుడి; సూర్యుడస్తమించువరకు మీ కోపము నిలిచియుండకూడదు. అపవాదికి చోటియ్యకుడి; దొంగిలువాడు ఇకమీదట దొంగిలక అక్కరగలవానికి పంచిపెట్టుటకు వీలుకలుగు నిమిత్తము తన

చేతులతో మంచి పనిచేయుచు కష్టపడవలెను. వినువారికి మేలు కలుగునట్లు అవసరమునుబట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూలవచనమే పలుకుడి గాని దుర్భాషయేదైనను మీనోట రానియ్యకుడి. దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి. విమోచనదినమువరకు ఆయనయందు మీరు ముద్రింపబడియున్నారు" ఎఫెస్సీ. **4:25-30.**

ఆయన సందేశమును విని దానికి లోబడి దేవునితో సమాధానపరచబడి యున్నామా మరియు ఆయనను సంతోషపెట్టు సంగతులను కలిగియున్నట్లైతే మనము ఆయన వంటి వారముగా మారగలము.

## ప్రశ్నలు :

**1.** యేసు చెప్పినట్లు రెండు గొప్ప ఆజ్ఞలు ఏవనగా, దేవునిని ప్రేమించడము మరియు పొరుగువానిని ప్రేమించడము

a. ............. అవును b. ............. కాదు

**2.** సర్వపరిపూర్ణత యందు ఏమి నిలచియున్నది?

a. .............. విశ్వాసము b. .............. నిరీక్షణ c. .............. ప్రేమ

**3.** ఆత్మచేత నడపించబడువారు క్రైస్తవులు

a. .............. గర్విష్టులుగా ఉండరు b. .............. వారు ఎవ్వరిని రెచ్చగొట్టరు

c. .............. అసూయపడరు d. .............. అసూయపడరు

e. .............. పైవన్నీ

**4.** శరీర సంబంధమైన కార్యములలో పాల్గొన్నట్లైతే వారు దేవుని రాజ్యములో ప్రవేశింపలేరని గలతీయలోని క్రైస్తవులకు హెచ్చరించబడినది.

a. ............. అవును b. ............. కాదు

**5.** శరీర స్వభావమును విడిచిపెట్టి, ఇక మీదట దొంగతనము చేయవద్దని, అపవాది మాటలు మాట్లాడవద్దని మరియు పరిశుద్ధాత్మను దుఃఖపరచవద్దని అపోస్తలుడైన పౌలు ఎవరికి తెలుపుచున్నాడు?

a. .............. క్రైస్తవులకు b. .............. క్రైస్తవులు కాని వారికి

# ఆత్మానుసారులు చేయు పనులు

## పాటము - 26

"సమాధాన సందేశము" నుండి వినిన ఉపదేశమునకు లోబడిన మనమందరము క్రీస్తును ధరించుకొనియున్నాము మరియు . . . . .

1.పాపము చేయుటకు చనిపోయాము

2.నీటిలో ముంచడము (బాప్తీస్మము) పొందాము

3.ఒక నూతన జీవము కలిగి తిరిగి లేచాము.

4.క్రీస్తునందు క్రీస్తులో, క్రీస్తు శరీరముతో చేర్చబడ్డాము. మనకు భౌతిక శరీరమున్నట్లే, క్రీస్తు శిష్యులుగా క్రీస్తునందు ఆత్మసంబంధమైన దేహమున్నది శరీరము ఎదుగుటకు ఎన్ని కార్యాలు జరగాలో అలాగే ఆత్మ సంబంధమైన దేహమునకు కార్యాలు జరగాలి. అప్పుడు వివిధ భాగాలు అనేక రకములైన పనులు చేయగలవు.

మానవ శరీర నిర్మాణము వలే, క్రీస్తు శిష్యులముగా మనము ఒక ఆత్మ సంబంధమైన శరీరముగా ఉన్నాము, మరియు శరీరములోని భాగములు ఎలాగు అనేక పనులు కలిగియున్నవో మనము కూడా క్రైస్తవులుగా అనేక పనులు కలిగియున్నాము. "ఒక్క శరీములో మనకు అనేక అవయములుండినను, ఈ అవయములన్నిటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో, ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములమై యున్నాము. మనకు భౌతిక శరీరమున్నట్టే క్రీస్తు శిష్యులుగా క్రీస్తునందు ఆత్మ సంబంధమైన కార్యములు జరగాలి. శరీరము ఉల్లాసంగా, ఉత్సాహంగా, బలంగా ఉండుటకు అనేక కార్యములలో జరగాలి. అప్పుడు వివిధ భాగాలు అనేక రకములైన పనులు చేయగలవు" రోమా. 14:4-5.

పౌలు చెరసాలలో ఉన్నప్పుడు వ్రాస్తూ, ఆత్మీయ పనులను గూర్చి లోతుగా దృష్టిపెట్టి తెలిపాడు. వాటినే వరములుగా వ్రాసాడు, "కాబట్టి, మీరు సమాధానమును బంధము చేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగిన వారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడచుకొనవలెనని, ప్రభువును బట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలు

కొనుచున్నాను. శరీర మొక్కటే, ఆత్మయు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపువిషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మ మొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికిపైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు". (ఎఫెస్సి. 4:1-6) అని పౌలు చెరసాలలో ఉన్నప్పుడు ఆత్మీయ వరములను గూర్చి అంతర్గతములను తెలిపాడు "ఆరోహణమాయెననగా ఆయన భూమియొక్క క్రింది భాగములకు దిగెననియు అర్థమిచ్చుచున్నదిగదా. దిగినవాడు తానే సమస్తమును నింపునట్లు ఆకాశమండలము లన్నిటికంటె మరి పైకి ఆరోహణమైన వాడునైయున్నాడు. మనమందరము విశ్వాస విషయములోను దేవుని కుమారుని గూర్చిన జ్ఞానవిషయములోను ఏకత్వము పొంది సంపూర్ణ పురుషులమగువరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు, ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు జీవిస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపోస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను, ఉపదేశకులనుగాను నియమించెను. అందువలన మనమిక మీదట పసిపిల్లలమై యుండి, మనుష్యుల మాయోపాయములచేత వంచనతోను, తప్పుమార్గమునకు లాగు కుయుక్తితోను, గాలికి కొట్టుకొనిపోవునట్లు, కల్పించబడిన ప్రతి ప్రేమగలిగి సత్యము చెప్పుచు క్రీస్తువలె ఉండుటకు, మనమన్ని విషయములలో ఎదుగుదము" (ఎఫెస్సి. 4:9-16). అయితే సాధారణంగా నేర క్రూరమైన కార్యములు కనబడవు కాని కొందరిలో అవి కనబడుతాయి.

"మన కనుగ్రహింపబడిన కృపచొప్పున వేర్వేరు కృపావరములు కలిగినవారమై యున్నాము గనుక, ప్రవచనవరమైతే విశ్వాస పరిమాణము చొప్పున ప్రవచింతుము; పరిచర్యయైతే పరిచర్యలోను, బోధించువాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పని కలిగియుందము. పంచిపెట్టువాడు శుద్ధమనస్సుతోను, పైవిచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను" (రోమా. 12:6-8) దీని నుండి ఆత్మ సంబంధ దేహము యొక్క కార్యములు క్రింద పేర్కొనబడినవి.

- ప్రవచించడము, మన విశ్వాసములో భాగములా ప్రవచించుము.

- సేవా లేదా పరిచర్య, మన పనులలో లేదా సేవా లేదా పరిచర్య - మన పరిచర్యలో దీనిని చేయుము.
- భోదింపగలవాడు బోధించుము
- హెచ్చరించువాడు హెచ్చరించుము
- ఇచ్చు లేదా అర్పించు వారు స్వేచ్ఛగా చేయుము
- నడిపించువాడు జ్ఞానముతో చేయుము

  మిక్కిలి ఆనందముతో జాలి కలిగిన కార్యములు చేయుము. ఇలాంటి కార్యక్రమములను చేయుచూ దేవుని సంతోషపెట్టు జీవితములో జీవించాలి. దేవుని ఎదుట మనము ఎలా జీవించాలో రోమా 12వ అధ్యాయములో ఈలాగు చెప్పబడుచున్నది.
- ప్రేమ యందు స్వచ్ఛత
- చెడును విసర్జించుట, మంచిని పట్టుకొనుట
- సహోదర ప్రేమతో ఒకరి నొకరు ప్రేమించుకొనుట
- ఒకర్ని ఒకరు గౌరవించుకొనుట
- ఆత్మయందు ఆతురత కలిగి ప్రభునకు పరిచర్య చేయుట
- నిరీక్షణయందు ఆనందం, శ్రమలలో సహనము, పట్టుదల కలిగిన ప్రార్థన
- పరిశుద్ధుల అవసరాలలో సహాయపడుట, ఆతిథ్యము చేయుట
- మిమ్ము శ్రమపెట్టువారితో మంచిగా మాట్లాడు, వారిని శపించక ఆశీర్వదించుట
- సంతోషించువారితో సంతోషించుట, ఏడ్చు వారితో ఏడ్చుట.
- ఒకరితో ఒకరు సఖ్యత కలిగి దురుసుగా ఉండక ప్రేమతో కలిసి ఉండుట
- చెడుకి చెడు చేయక అందరికి మందిదేదో జ్ఞానముగా ఆలోచించుట
- సాధ్యమైతే నీకు వీలైనంత వరకు అందరితో సమాధానము కలిగియుండుట
- సహోదరులారా మీకు మీరు ప్రతీకారము తీర్చుకొనక దేవుని ఉగ్రతకు విడువుము.
- నీ శత్రువునకు మంచి కార్యములు చేయుము వాటిచేత అతని తలమీద నిప్పులు పడతాయి. మరియు ఎఫెస్సి 4:11 చదువుము, ఆయన

శరీరమును సంఘము క్షేమాభివృద్ధి పొందుటకు సంపూర్ణమగుటకు దేవున కుమారుని యందు విశ్వాసముతో ఐక్యత కలిగి సంపూర్ణమగుటకు కొందరిని ఈలాగున ఏర్పర్చెను

- అపోస్తలులుగాను - ప్రవక్తలుగాను
- సువార్తికులు - కాపరులు - బోధకులుగా

కావున క్రీస్తు శరీరము అనగా సంఘమునందు మనమందరము ఒకే రకములైన కార్యములు కలిగి లేము కాని మనమందరము పరిచర్యచేయు సేవకులము, చేయవలసినన్నిటిని మరియు జనములను మధ్య గొప్పకొరకు కాకుండా ఒకరి నౌకరు ఘనులుగా ఎంచుకొనుడి.

## ప్రశ్నలు :

1. క్రీస్తును ధరించుకొన్న వారినందరిని దేవుడు క్రీస్తు స్థాపించిన సంఘముతో చేర్చుచున్నాడు.

   a. .............. అవును b. .............. కాదు

2. క్రీస్తు శరీరము అనేక పనులను కలిగియున్నట్లు వ్యక్తిగతముగా మనము కూడా అనేక కార్యములను చేయవలెను

   a. .............. అవును b. .............. కాదు

3. అపోస్తలులు, ప్రవక్తలు, సువార్తికులు, కాపరులు లేదా పెద్దలు మరియు ఉపదేశకుల యొక్క పనులు

   a. .............. ప్రతి క్రైస్తవునికి పనులు లేదా కార్యములను నియమించడం
   b. .............. క్రైస్తవులు పరిపూర్ణులగుటకు సేవా పరిచర్యలో సిద్దపర్చడం
   c. .............. పై రెండు

4. సంఘము ఐక్యత కలిగియుండుటకు మనము దేవుని వాక్య జ్ఞానములో పెరుగుచూ, సంఘము యొక్క పనులు చేయవలెను.

   a. .............. అవును b. .............. కాదు

5. క్రైస్తవులు దేవుని పరిచారకులు, యజమానుడు ఏమి చెయ్యాలని కోరుచున్నాడో అది కాకుండా మనకు ఇష్టమైనది ఎన్నుకొని చేయవచ్చును.

   a. .............. అవును b. .............. కాదు

# విశ్వాసమందు నిలిచియుండుట

## పాటము - 27

ఒక వ్యక్తి మొదట సువార్త వినునప్పుడు . . .  ఈ విషయములను వినవలెను

ఎ. సువార్త సందేశము అనగా యేసు (1 కొరింథి. 15:1-4)

1. శరీరముతో భూమిపైకి వచ్చిన దేవుని కుమారుడు
2. మన పాపము కొరకు శిలువ వేయబడ్డాడు
3. సమాధి చేయబడి మూడవ రోజున తిరిగిలేచాడు
4. ఆయనను ఎరిగిన వారికి చాలామందికి కనబడ్డాడు

బి. ఆ సందేశమునకు స్పందనలు . . . . ఈలాగు ఉండవలెను

1. ఆయన దేవుని కుమారుడని నమ్ముట
2. పాపముల నుండి మారుమనస్సు
3. నడక దేవుని మార్గములోకి మార్చుట
4. పాపములో మరణించి, దానిని బాప్తీస్మము నందు పాతిపెట్టుట

సి. వారు క్రీస్తు నందు ఒక నూతన సృష్టిగా లేపబడి, దేవుని పిల్లలుగా పిలువబడ్డారు. విశ్రాంతిని దేవుడు సిద్ధపరిచాడు కాని అపవాది ప్రతి విషయములలో మనపై ప్రయోగము చేసి మనలను మునుపటి పాప జీవితములోనికి మార్చును, పేతురు ఇలా వ్రాశారు". వారు ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు విషయమైన అనుభవ జ్ఞానముచేత ఈ లోకమాలిన్యములను తప్పించుకొనిన తరువాత మరల వాటిలో చిక్కుబడి వాటిచేత జయింపబడినయెడల, వారి కడవరి స్థితి మొదటి స్థితికంటె మరి చెడ్డదగును. వారు నీతిమార్గమును అనుభవపూర్వకముగా తెలిసికొని, తమకు అప్పగింపబడిన పరిశుద్ధమైన ఆజ్ఞ నుండి తొలగిపోవుటకంటె ఆ మార్గము అనుభవపూర్వకముగా తెలియక యుండుటయే వారికి మేలు" 2 పేతురు 2:20-21

అపొస్తలుడైన యోహాను కూడా కొంత లోతైన సందేశము ఇచ్చాడు వెలుగులో ఉన్నానని చెప్పుకొనుచు, తన సహోదరుని ద్వేషించువాడు ఇప్పటివరకును చీకటిలోనేయున్నాడు. 1 యోహాను 2:9

"లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించినయెడల తండ్రి ప్రేమ వానిలో నుండదు. లోకములో ఉన్నదంతయు, అనగా శరీరాశయు, నేత్రాశయు జీవపు డంబమును తండ్రివలన

పుట్టినవి కావు; అవి లోకసంబంధమైనవవే. లోకమును దాని ఆశయు గతించిపోవున్నవి గాని, దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరమును నిలుచును" 1 యోహాను 2:15-17.

"తన సహోదరుని ద్వేషించువాడు నరహంతకుడు. ఏ నరహంతకుడు యందును నిత్యజీవముండదని మీరెరుగుదురు" 1 యోహాను 3:15; పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులందరును అగ్నిగంధకములతో మండు గుండములో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము" ప్రకటన 21:8; "కుక్కలును మాంత్రికులును వ్యభిచారులును నరహంతకులును విగ్రహారాధకులును అబద్ధమును ప్రేమించి జరిగించు ప్రతివాడును వెలుపట నుందురు" ప్రకటన 22:15.

ఒకవేళ క్రైస్తవుడు తిరిగి మరలా తన పాతజీవితమునకు మరలిన ఎడల వారు ఎంత మాత్రము మంచివారు కాదు, చెడ్డవారుగానే ఉందురు. దేవుని నుండి వెనుకకు తిరిగిన తావే భ్రష్టత్వమునకు దాసులైయుండియు, అట్టివారికి స్వాతంత్ర్యము ఇత్తుమని చెప్పుదురు. ఒకడు దేనివలన జయింపబడునో దానికే తాను దాసుడగును గదా. వారు ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు విషయమైన అనుభవ జ్ఞానముచేత ఈ లోకమాలిన్యములను తప్పించుకొనిన తరువాత మరల వాటిలో చిక్కుబడి వాటిచేత జయింపబడినయెడల, వారి కడవరి స్థితి మొదటి స్థితికంటె మరి చెడ్డదగును. వారు నీతిమార్గమును అనుభవపూర్వకముగా తెలిసికొని, తమకు అప్పగింపబడిన పరిశుద్ధమైన ఆజ్ఞనుండి తొలగిపోవుటకంటే ఆ మార్గము అనుభవపూర్వకముగా తెలియక యుండుటయే వారికి మేలు. "కుక్క తన వాంతికి తిరిగినట్టును, కడుగబడిన పంది బురదలో దొర్లుటకు మళ్లినట్టును అను నిజమైన సామెత చొప్పున వీరికి సంభవించెను." (2 పేతురు 2:19-22) వానియందు ఆయన ఎంత మాత్రము ఆనందించడని హెబ్రీ గ్రంధకర్త ఇలా వ్రాశాడు. "కాబట్టి మీ ధైర్యమును విడిచిపెట్టకుడి; దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును. మీరు దేవుని చిత్తమును నెరవేర్చినవారై, వాగ్దానము పొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమై యున్నది. ఇక కాలము బహు కొంచెముగా ఉన్నది, వచ్చుచున్నవాడు ఆలస్యముచేయక వచ్చును. నా యెదుట నీతిమంతుడైనవాడు విశ్వాసమూలముగా జీవించునుగాని అతడు వెనుకతీసిన యెడల అతని యందు నా ఆత్మకు

సంతోషముండదు. అయితే మనము నశించుటకు వెనుతీయువారము కాము గాని ఆత్మను రక్షించుకొనుటకు విశ్వాసము కలిగినవారమై యున్నాము." హెబ్రీ. 10:35-39

నీతిమంతుల మార్గములో పోవుటకు అందు ప్రవేశించుట మాత్రమే చాలదు. ఎందుకనగా ఒకడు క్రీస్తులో నుండి తిరిగి తన పాపజీవితములోనికి తిరుగును. మొదటి శతాబ్దంలో స్థాపించబడిన ఆసియాలోని ఏడు సంఘములకు చెప్పబడిన సందేశమును చూద్దాము. వీటిలో కొన్ని సంఘములను పౌలు దర్శించాడు.

ఎఫెస్సీ: అయినను మొదట నీకుండిన ప్రేమను నీవు వదిలితివని నేను నీ మీద తప్పు ఒకటి మోపవలసియున్నది. నీవు ఏ స్థితిలోనుండి పడితివో అది జ్ఞాపకము చేసికొని మారుమనస్సు పొంది ఆ మొదటి క్రియలను చేయుము. అట్లుచేసి నీవు మారు మనస్సు పొందితేనే సరి; లేనియెడల నేను నీ యొద్దకు వచ్చి నీ దీపస్తంభమును దాని చోట నుండి తీసివేతును" ప్రకటన 2:4-5

స్ముర్న: "ఇదిగో మీరు శోధింపబడునట్లు అపవాది మీలో కొందరిని చెరలో వేయింపబోవుచున్నాడు; పది దినములు శ్రమ కలుగును; మరణము వరకు నమ్మకముగా ఉండుము. నేను నీకు జీవకిరీటమిచ్చెదను" ప్రకటన 2:10

పెర్గెమ : "సాతాను సింహాసనమున్న స్థలములో నీవు కాపురమున్నావని నేనెరుగుదును. మరియు సాతాను కాపురమున్న ఆ స్థలములో, నాయందు విశ్వాసియైయుండి నన్నుగూరి సాక్షియైన అంతిపయనువాడు . . . అయినను నేను నీ మీద కొన్ని తప్పిదములు మోపవలసియున్నది. అవేవనగా, విగ్రహములకు బలియిచ్చిన వాటిని తినునట్లును, జారత్వము చేయునట్లును, ఇశ్రాయేలీయులకు ఉరి యొడ్డుమని బాలాక కావున మారుమనస్సు పొందుము; లేని యెడల నేను నీ యొద్దకు త్వరగా వచ్చి నా నోట నుండి వచ్చు ఖడ్గముచేత వీరితో యుద్ధము చేసెదను" ప్రకటన 2:13, 14, 16

తుయతైర : "అయినను నీ మీద తప్పు ఒకటి నేను మోపవలసియున్నది; ఏమనగా, తాను ప్రవక్తినని చెప్పుకొనుచున్న యెజెబెలను స్త్రీని నీ వుండనిచ్చుచున్నావు. జారత్వము చేయుటకును, విగ్రహములకు బలియిచ్చిన వాటిని తినుటకును అది నా దాసులకు బోధించుచు వారిని మోసపరచుచున్నది." ప్రకటన 2:20

సార్దీసు : "సార్దీస్‌లో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము ఏడు నక్షత్రములును దేవుని యేడాత్మలును గలవాడు చెప్పు సంగతులేవనగా నీ క్రియలను

నేనెరుగుదును. ఏమనగా, జీవించుచున్నావన్న పేరు మాత్రమున్నది గాని నీవు మృతుడవే నీ క్రియలు నా దేవుని యెదుట సంపూర్ణమైనవిగా నాకు కనబడలేదు గనుక జాగరూకుడవై. చావనైయున్న మిగిలినవాటిని బలపరచుము" ప్రకటన 3:1-2.

ఫిలదెల్ఫియ : "నీవు నా ఓర్పు విషయమైన వాక్యమును గైకొంటివి గనుక భూనివాసులను శోధించుటకు లోకమంతటిమీదికి రాబోవు శోధనకాలములో నేనును నిన్ను కాపాడెదను" ప్రకటన 3:10.

లవొదికియ : "నీ క్రియలను నేనెరుగుదును, నీవు చల్లగానైనను వెచ్చగానైనను లేవు; నీవు చల్లగానైనను వెచ్చగానైనను ఉండిన మేలు. నీవు వెచ్చగానైనను చల్లగానేనను ఉండక, నులివెచ్చనగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోటనుండి ఉమ్మివేయ నుద్దేశించుచున్నాను" ప్రకటన 3:15-16

"తరచుగా పౌలు ఇలా సూచిస్తున్నాడు తాను నిలుచుచున్నానని తలంచు కొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను" 1 కొరింథి. 10:12

ప్రశ్నలు :

1. ఒక క్రైస్తవుడు నీతిమార్గములో జీవించడంలో కొనసాగకుండా చెడ్డవారుగా మారునని పేతురు చెప్పుచున్నాడు.

   a. .............. అవును b. .............. కాదు

2. శరీర సంబంధమైన కార్యములవైపు వెనుకకు తిరిగినట్లైతే వారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని గలతీలోని క్రైస్తవులకు పౌలు వ్రాశాడు

   a. .............. అవును b. .............. కాదు

3. ఒక క్రైస్తవుడు చీకటిలో ఉండునని యోహాను చెప్పాడు.

   a. .............. అవును b. .............. కాదు

4. ఎవరి మీద దేవుని కోపము ప్రదర్శించబడుతుంది?

   a. .............. అవిధేయులు b. .............. దుర్మార్గులు

   c. .............. సత్యమును అడ్డగించువారు d. .............. పైవన్నీ

5. లోకము, దాని ఆశలు గతించిపోవును కాని దేవుని చిత్తము నిత్యము ఉండును.

   a. .............. అవును b. .............. కాదు

# క్రొత్త నిబంధన ఆరాధన

## పాటము - 28

"అయితే యధార్థముగా ఆరాధించువారు ఆత్మతోను, సత్యముతోను, తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది; అది ఇప్పుడును వచ్చేయున్నది; తను ఆరాధించువారు అట్టి వారే కావలెనని తండ్రి కోరుచున్నాడు" యోహాను 4:23 ధనము మరియు వస్తువులను కొందరు ఆరాధించుదురు. ఇది నిజమైన ఆరాధనా? కాదు. ఆరాధననునది నమ్మకము, విధేయత, ప్రేమ యొక్క భావముతో మరియు స్తుతి గౌరవముల యొక్క క్రియలు కలిగినది. ఆరాధన ఒక ఆచారము, ప్రయోగము, మతపరమైనది కాదు.

- ఇతరులు జంతు బలులర్పించి దేవుని ఆరాధించారు.
- ఇశ్రాయేలియుల ప్రజలు మచ్చ, డాగు, లేని బలులను మరియు దహన బలులను అర్పించి ఆరాధించారు.
- దేవుడు లోకమును ప్రేమించి తన కుమారుని బలి అర్పించాడు.
- క్రీస్తు తన శరీరమును పరిపూర్ణ బలిగా అర్పించాడు.
- ఆయనయందు నమ్మకము, విధేయత వలన పాప క్షమాపణ కలుగును
- క్రైస్తవులు, వారి దేహములను సజీవ యాగములుగా సమర్పించవలెను.

### ఎవరిని ఆరాధించవలెను :

క్రీస్తునందున్న వారికి పౌలు ఈలాగు చెప్పాడు, "కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమునుబట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది." రోమా 12:1. సజీవ యాగముగా సమర్పించుకొనుటలో, వస్తువు యొక్క ఆధ్యాత్మికత ఆరాధనలో చాలా ముఖ్యమైనది. ఒక మనుష్యుని అంతరంగములో ప్రేమ, సమాధానము మరియు కృతజ్ఞతా వైఖరులన్నట్లైతే, అప్పుడు ఇవి ఏదో ఒక మార్గము, మాటల, ఆలోచనలు, మరియు క్రియల ద్వారా వ్యక్తపరచుటకు ఒక కోరిక కలుగును. ఇలాంటి వ్యక్తీకరణలలో దేవుని చిత్తం వైపు నడిపించబడినప్పుడు పలు విధములుగా అనగా అవకాశమును బట్టి మంచి చేయడము, కీర్తించడము, కృతజ్ఞతతో ప్రార్థించడము,

ఇతరులకు సహాయము చేయడం ద్వారా ఇవ్వడములో వున్న సంతోషము, మన యెడల దేవుని సంకల్పమును తెలుసుకొనుటకు దేవుని వాక్యమును చదువుటలోను మరియు ఆయనను సంతోషపరచడము వంటివి జరుగును. మనకొరకు యేసు యొక్క పరిపూర్ణబలియాగమును జ్ఞాపకము చేసుకోవడము మరియు దేవుని పోలికలు మనలో కనబడునట్లు అనుదినము నడుచుకొనడము.

దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతో (భౌతికం కాదు) మరియు సత్యముతో (ఆచారములతో కాదు) ఆరాధించవలెనని. యోహాను 4:24 నందు ధృడపరుస్తున్నది. "దేవుడు ఒక ఆత్మ". ఈ పధములు సాధారణముగా మన చెవులలో ఎప్పుడు వినబడని లోతైన గొప్ప పదములు. వారికి కలిగిన గొప్ప కనబడిన వాటిలోని మహిమలు వారికి నిజముగా కనబడును. మరియు అపార్థము చేసుకొనబడిన వారి యొక్క అర్థములను సరిచేయు పదములు.

1. దేవుని అసాధారణ విషయములు. అపోస్తులుల కార్యములు 7:48
2. దేవుడు, విగ్రహము లాంటి ఒక వస్తువు కాదు?
3. శాస్త్రవేత్తలు ఆలోచించునట్లు దేవుడు ఒక పరిష్కార వస్తువు కాదు. దేవుడు ఒక జీవం.
4. మనుష్యునికి ఉపయోగపడే దేవాలయం, బలులు వంటి వాటి కంటే గొప్పవాడు దేవుడు. అపోస్తులుల కార్యములు 17:25

## ఎప్పుడు ఆరాధించాలి :

ఒక సజీవమైన బలియాగముగా జీవించుట ద్వారా ప్రతి విషయమునందు దేవునికి కృతజ్ఞత, మహిమ మరియు స్తుతి చెల్లించుదురు.

a. దేవుని పిల్లలకు మరియు ఇతరులకు సహాయపడుట
b. ఇతరుల సమర్పణ జీవితంలో జీవించుటకు ప్రోత్సహించుట
c. క్రీస్తునందు క్షమాపణ, రక్షణను ప్రకటించుట
d. మన విమోచకుని గూర్చిన సువార్త ప్రకటించుట

కావున మనము దేవుని సేవచేయడము, బోధించడము, పాడటము, హెచ్చరించడము మరియు సమాజముగా కూడుకొనుట ఎపుడైన ఎక్కడైనా దేవునిని మహిమ పరచగలము మరియు దేవుని ఆరాధించవలెను. పరిశుద్ధ లేఖనములలో

చెప్పబడినట్లు ప్రతి ఆదివారమున సంఘము ఆరాధించవలెను.

## ఎక్కడ ఆరాధించవలెను :

సమరయ స్త్రీతో యేసు ఇలా చెప్పాడు, "అమ్మా, ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమందు ఈ పర్వతము మీదనైనను యెరూషలేములోనైనను మీరు తండ్రిని ఆరాధింపరు. నా మాట నమ్ముము;" యోహాను 4:21. ఒక ప్రత్యేక భవనమునకు వెళ్ళడము లేక ప్రత్యేక స్థలమునకు వెళ్ళాడానికి దేవుడు కోరలేదు, కాని భౌతికమైన విషయములకంటే వేరుగా దేవుడు ఒకని వ్యక్తి నుండి కోరుచున్నాడు. మనము సమూహముగా లేదా సంఘముగా కూడుకొనుట ద్వారా అంతర్గత భావాలు ప్రోత్సహించబడి సంఘముగా దేవునిని ఆరాధించుదుము.

## ఎలాగు ఆరాధించవలెను :

ఏమి, ఎవరు, ఎప్పుడు, ఎక్కడ అను విషయములను అర్థము చేసుకోవడము ద్వారా ఎలాగు ఆరాధించవలెనో తెలుసుకొనుటకు సహాయపడును. క్రీస్తునందు మనము విశ్వాసము కలిగి దేవుని ఘనపరచుట, మహిమపరచుట స్తుతించుట మరియు ఆరాధించుటకు మన జీవితమును సజీవ యాగముగా, బలియాగముగా సమర్పించుట వలన వాక్య ఉపదేశ క్రమమును అనుసరించి చేయవలయును. ఒకడు తనలోని ఆత్మీయ భావములతో, అంతర్గత ఆలోచనలతో ఆత్మదేవుని ఆరాధించవలెను గాని దినసరి పనులవలె ఆరాధించకూడదు.

కావున, ఒకని భావములు, మరియు ఆలోచనలు దైవజ్ఞానముపై ఆధారపడియున్నట్లైతే, అతను దేవునితో అన్యోన్యమైన సంబంధము కలిగియుండును. అతని అంతరంగమునందు దేవునిని స్తుతించుటకు సిద్ధపడి ఒక సజీవ సమర్పణగా దేవునికి ఆత్మతో మరియు సత్యముతో ఆయనను ఆరాధించగలడు.

## వ్యర్థమైన ఆరాధన

మానవుని అంతరంగము నుండి ఆత్మీయత, పాడుట, ప్రార్థనలు, ఆరాధనా భావములు, స్తుతించెడు వంటి వాటితో దేవుని మహిమపరచడము వంటి సత్క్రియల వలన మానవుడు దేవునిచే అంగీకరించబడును కాని ఒకని అంతరంగములో నుండి వ్యతిరేక కార్యములవలన చేయబడె ఆరాధన అంగీకరించబడదు, ఏలాగనగా:

- వ్యక్తిగత ఆశలు నెరవేర్చుట కొరకు చేసే ప్రార్థనలు
- వ్యక్తిగత గుర్తింపు కొరకు ఇచ్చే కానుకలు

- దేవుని ఆలోచన లేకుండా నోటితో మాత్రమే పాటలు పాడడము

- మనుష్యుల గొప్పల కొరకై ప్రసంగములు

- దేవునికి కృతజ్ఞతలు తెలుపకుండా, పాప క్షమాపణ, విడుదల మరియు సమాధానములను గూర్చి క్రీస్తు పరిపూర్ణ బలియాగమును జ్ఞాపకము చేసుకొనకుండా ప్రభు భోజనములో చేయి వేయడము.

- స్వార్థ లేదా స్వంత సంతోషం కొరకు మంచి పనులు చేయడము.

దేవుని రాజ్యము నిజముగా నీలో ఉన్నయెడల, అప్పుడు నీ ప్రవర్తనలో, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము వంట లక్షణములు నీ క్రియలలో ప్రతిబింబించును.

## ప్రశ్నలు :

**1.** ఎవరిని ఆరాధించాలి?

a. .............. యెహోవా దేవుడు  b. .............. గురువులు

c. .............. ప్రవక్తలు  d. .............. యేసు

**2.** ఎప్పుడు మనము ఆరాధించాలి ?

a. .............. ప్రతి ఆదివారము  b. .............. వారమునకు మూడు సార్లు

**3.** దేవుని ఆరాధించుటకు ఒకరు ఒక భవనము లేదా ఆలయమునకు పోవలెను

a. .............. అవును  b. .............. కాదు

**4.** ఆరాధన అనగా

a. .............. ఒక విగ్రహము లేదా బలిపీఠమునకు సాగిలపడుట

b. .............. యాజకుని ద్వారా చేయబడే ఒకే ఆచారము

c. .............. అంతరంగములోని భావాలతో దేవునిని ఘనపరచుట.

**5.** ఆరాధన కార్యమును వ్యర్థముగా చేయకూడదు. ఎందుకనగా అన్ని రకముల ఆరాధనను దేవుడు అంగీకరించడు

a. .............. అవును  b. .............. కాదు

# నిత్యజీవము లేదా నిత్యనరకమును ఎన్నుకొనుట

## పాటము - 29

"- నీవు, నీకు ఒక్కడే అయ్యున్న నీ కుమారుని ఇయ్య వెనుక తీయక యీ కార్యము చేసినందున నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రములవలెను సముద్రతీరమందలి యిసుకవలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింప చేసెదను, నీ సంతతి వారు తమ శత్రువుల గవిని స్వాధీనపరచుకొందురు. మరియు నీవు నా మాట వినినందున భూలోకములోని జనములన్నియు నీ సంతానము వలన ఆశీర్వదించబడును నాతోడని ప్రమాణము చేసియున్నానని యెహోవా సెలవిచ్చెననెను" ఆదికాండము 22:16-18

అనేక సంవత్సరముల తర్వాత అబ్రహాము సంతానమైన ప్రజలలోనుండి ఒకరిని గూర్చి దేవుడు ఇలాగు చెప్పాడు, "తరువాత అతనిని తొలగించి దావీదును వారికి రాజుగా ఏర్పరచెను. మరియు ఆయన - నేను యెష్షయి కుమారుడైన దావీదును కనుగొంటిని;అతడు నా యిష్టానుసారుడైన మనుష్యుడు, అతడు నా ఉద్దేశములన్నియు నెరవేర్చునని చెప్పి అతనిని గూర్చి సాక్ష్యమిచ్చెను" అపో. కార్య. 13:22-23

మానవాళిని రక్షించుటకు మరియు వారిని తిరిగి దేవునితో సమాధాన పరచుటకు కొరకు అబ్రహాము సంతానములోనుండి రక్షకుడు వచ్చునని పాత నిబంధనలోని అనేక ప్రవక్తల ప్రవచించారు. "అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారు పంపెను; ఆయన స్త్రీయందు పుట్టి, మనము దత్తపుత్రులను కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్నవారిని విమోచించుటకై ధర్మశాస్త్రమును లోబడినవాడాయెను. మరియు మీరు కుమారులైయున్నందున - నాయనా తండ్రీ, అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములలోనికి పంపెను" గలతి. 4:4-6

ప్రవచనములన్ని యేసునందు నేరవేరినవి "ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టి వేయవచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు. ఆకాశమును భూమియు గతించిపోయిననేగాని ధర్మశాస్త్రమంతయు నెరవేరువరకు దానినుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను

తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను " మత్తయి 5:17,18

"తరువాత, ఆయన తాను పెరిగిన నజరేతునకు వచ్చెను. తన వాడుకచొప్పున విశ్రాంతిదినమందు సమాజమందిరము లోనికి వెళ్లి, చదువుటకై నిలుచుండగా. ప్రవక్తయైన యెషయా గ్రంథము ఆయన చేతి కియ్యబడెను; ఆయన గ్రంథము విప్పగా - ప్రభువు ఆత్మ నా మీద ఉన్నది బీదలకు సువార్త ప్రకటించుటకై ఆయన నన్ను అభిషేకించెను చెరలోనున్న వారికి విడుదలను, గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకును నలిగినవారిని విడిపించుటకును ప్రభువు హితవత్సరము ప్రకటించుటకును ఆయన నన్ను పంపియున్నాడు అని వ్రాయబడిన చోటు ఆయనకు దొరికెను. ఆయన గ్రంథము చుట్టి పరిచారకుకిచ్చి కూర్చుండెను. సమాజమందిరములో నున్నవారందరు ఆయనను తేరిచూడగా; ఆయన - నేడు మీ వినికిడిలో ఈ లేఖనము నెరవేరినదని వారితో చెప్పసాగెను." లూకా 4:16-21

మానవుని యొక్క పాప పరిహార పరిపూర్ణబలిగా అర్పించుటకు శరీరములో ఉన్న దేవుని కుమారుడు (ఇమ్మానుయేలు) తన జీవితమున పాపములేని తన శరీరమును అర్పించాడు. మానవులందరు ఆయనయందు విశ్వాసముంచి, ఆయనకు లోబడి పాప క్షమాపణపొందుటకు ఈ బలియాగము ద్వారా మనకు అవకాశము కలిగిస్తున్నది. కనుక అందరు క్రీస్తును అంగీకరించి, ఆయనయందు పాప క్షమాపణ అను దేవుని బహుమానమును పొందుటకు దేవుడు కోరుచున్నాడు, "కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గాని యెవడను నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడైయున్నాడు" 2 పేతురు 3:9

## పాప క్షమాపణ గూర్చి

క్రీస్తు సువార్త సందేశమును వినినవారు ఆయన యందు విశ్వసించి, అంగీకరించి పాపమందు మరణించుటకు బాప్తిస్మము పొంది, క్రీస్తు మరణముతో పాటు సమాధిచేయబడి మరియు ఒక క్రొత్త సృష్టిగా ఆత్మ సంబంధిగా దేవునిచే లేపబడి, రక్షింపబడిన వారితో అనగా క్రీస్తు శరీరము (సంఘము)తో చేర్చబడును. పరిశుద్ధాత్మవరము పొందుదురు. అప్పుడు వారు ఆత్మఫలమును ధరించకొందురు,

“అయితే ఆత్మ ఫలమేమనగా, ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము”గలతి 5:22

నిత్యత్వములో వారు ఎక్కడ ఉండవలెననునది వారి యొక్క అనుదిన జీవితములో తీసుకొనే నిర్ణయాలు మరియు వాటిని అనుసరించుటను బట్టి ఉండును. ప్రేమ, దయ, యదార్ధము, నమ్మకము, సాత్వికము, జాలి మరియు కనికరము కలిగిన దేవునితోకూడా ఉండడమా లేక అబద్ధమునకు కర్త, మోసము, హత్య, దుష్టుడు మరియు అవినీతి కర్తయైన అపవాదితో కూడ ఉండడమా నిర్ణయించబడును. పరలోకము దేవుని నివాసము, సమస్త నీతి, కలిగి అద్భుతమైనది మరియు ప్రభావము వంటి మానవ పరముగా వర్ణించబడినది.

## నిత్యజీవము - పరలోకము

ఎ. “వెంటనే నేను ఆత్మవశుడనైతిని. అదిగో పరలోకమందు ఒక సింహాసనమునందు ఒకడు ఆసీనుడైయుండెను, ఆసీనుడైనవాడు, దృష్టికి సూర్యకాంత పద్మరాగములనుపోలినవాడు; మరకతము వలె ప్రకాశించు ఇంద్రధనస్సు సింహాసన మును ఆవరించి యుండెను. సింహాసనముచుట్టు ఇరువది నాలుగు సింహాసన ములుండెను. ఈ సింహాసనమునందు ఇరువదినలుగురు పెద్దలు తెల్లని వస్త్రములు ధరించుకొని, తమ తలల మీద సువర్ణ కిరీటములు పెట్టుకొనన్నవరై కూర్చుండిరి” ప్రకటన 4:2-4

బి. “ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించిపోయెనని సింహాసనములోనుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని” ప్రకటన 21:4

సి. “మరియు మన దేవుని దాసులారా, ఆయనకు భయపడువారలారా, కొద్దివారేమి గొప్పవారేమి మీరందరు ఆయనను స్తుతించుడి అని చెప్పుచున్న యొక్క స్వరము సింహాసనమునొద్దనుండి వచ్చెను. అప్పుడు గొప్ప జన సమూహపు శబ్దమును, విస్తారమైన జలముల శబ్దము, బలమైన ఉరుముల శబ్దమును పోలిన యొక్క స్వరము - సర్వాధికారియు ప్రభువునగు మన దేవుడు ఏలుచున్నాడు; ఆయన స్తుతించుడి, గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది;” ప్రకటన 19:5-6

డి. "దానిలో ఏ దేవాలయమును నాకు కనబడలేదు. సర్వాధికారియైన దేవుడగు ప్రభువును గొఱ్ఱపిల్లయు దానికి దేవాలయమై యున్నారు. ఆ పట్టములో ప్రకాశించుటకై సూర్యుడైనను చంద్రుడైనను దానికక్కరలేదు; దేవుని మహిమయే దానిలో ప్రకాశించుచున్నది, గొఱ్ఱెపిల్లయే దానికి దీపము. జనములు దాని వెలుగునందు సంచరింతురు; భూరాజులు తమ మహిమను దానిలోనికి తీసికొనివత్తురు. అక్కడ రాత్రి లేనందున దాని గుమ్మములు పగటివేళ ఏమాత్రమును వేయబడవు" ప్రకటన 21:22-25

## నిత్యమరణము - నరకము

నరకము అపవాది నివాస స్థలం. దాని దూతలు మరియు చేర్చువారందురు.

ఎ. "అప్పుడు సమస్త జనములు ఆయనయెదుట పోగుచేయబడుదురు; గొల్లవాడు మేకలలోనుండి గొఱ్ఱెలను వేరుపరచునట్లు ఆయన వారిని వేరుపరచి తన కుడివైపున గొఱ్ఱెలను ఎడమవైపున మేకలను నిలువబెట్టును" మత్తయి 25:32-33

బి. "మనుష్యకుమారుడు తన దూతలను పంపును; వారాయన రాజ్యములో నుండి ఆటంకములగు సకలమైనవాటిని దుర్నీతిపరులను సమకూర్చి అగ్నిగుండములో పడవేయుదురు" మత్తయి 14:41

సి. "ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును" మత్తయి 7:21

డి. "అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి; జారులైనను విగ్రహారాధకులైనను వ్యభిచారులైనను ఆడంగితనముగలవారైనను పురుషసంయోగులైనను దొంగలైనను లోభులైనను త్రాగుబోతులైనను దూషకులైనను దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు" 1 కొరింథీ. 6:9-10

"శరీరకార్యములు స్పష్టమైయున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో

కూడిన ఆటపాటలు మొదలైనవి. వీటినిగూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను" గలతీ. **5:19-21**

ఇ. "పిరికివారును, అవిశ్వాసులును, అసహ్యులును, నరహంతకులును, వ్యభిచారులును, మాంత్రికులును, విగ్రహారాధకులును, అబద్ధికులును అగ్నిగంధకములతో మండు గుండములో పాలుపొందుదురు; ఇది రెండవ మరణము" ప్రకటన **21:8**

## ప్రశ్నలు :

**1.** దేవుడు మానవుని కొరకు ఒక రక్షకుడని పంపించాడా?

a. .............. అవును b. .............. కాదు

**2.** రక్షకుడు అనగా ఏవరు?

a. .............. తండ్రియైన

b. .............. కుమారుడైన క్రీస్తు

c. .............. మానవులు తయారు చేసినది

d. .............. ఏది కాదు

**3.** మరణము తర్వాత ఏమి పొందుదురు?

a. .............. నిత్యజీవము లేకా నిత్యమరణము

b. .............. ఏది ఇష్టమైతే అది

**4.** క్రీస్తు నందున్న వారందరు విశ్వాసమందు నిలిచిఉండవలెను?

a. .............. అవును b. .............. కాదు

**5.** అంత్యదినమున భూమిపైన ఎవరు రక్షింపబడుదురు?

a. .............. అందరు

b. .............. క్రీస్తు విశ్వాసులు

c. .............. ఇతర దేవతలను ఆరాధించువారు

# తీర్పు మరియు నిత్యత్వము

## పాఠము - 30

పరిమితమైన మన మనస్సుకు నిత్యత్వమును అవగాహన చేసుకోవడము చాలా కష్టము కాని దేవుడు భూమ్యాకాశములను సృష్టించక ముందు ఉన్నాడు మరియు భూమ్యాకాశములు గతించిపోయిన తర్వాత కూడా ఉన్నాడు. క్రీస్తు తిరిగి వచ్చున్నప్పుడు ప్రతి ఒక్కరు వారి సృష్టికర్త అనగా సర్వోన్నతుడైన దేవుని ఎదుట, భూమిపైన జరిగించిన తమ కార్యముల లెక్క అప్పజెప్పవలయును.

ఆ దినమున మనకు ఒక గొప్ప న్యాయవాది యేసును మన పక్షమున కలిగియుండడము ఎంతో గొప్పగా ఉండును. "కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి" (రోమా. 6:4). కావున తనకు విధేయులైన విశ్వాసుల పక్షమున ఆయన మాట్లాడును. అప్పుడు దేవుడు మనలను తన సన్నిధి లోనికి ఆహ్వానించును. అప్పుడు మనము నిరంతరము ఆనందముతో ఆయన కీర్తించు మరియు కృతజ్ఞతాస్తులు చెల్లించుచునుందుము. భయములేని, బాధలేని, దుఃఖము లేని, ఏడ్పు లేని, చీకిటిలేని చోట మనముండుటకు యేసు మన కొరకు మరణించాడు. అచ్చట ప్రేమ, సంతోషము, సమాధానము, సత్యము మరియు యధార్ధత నిరంతరము ఉండును.

మరొక రకమైన సమూహ ప్రజలున్నారు. వారికి వారి పక్షముగా న్యాయవాది లేడు. వారి పరిస్థితి ఏలాగు ఉండును? వారు లోకము తమ కోర్కెలను తీర్చుకుంటూ లోబక తిరుగ బడ్డారు మరియు వారు సర్వోన్నతుడైన దేవునిని గుర్తించనూ లేదు. కాబట్టి తీర్పు తీర్చు మనుష్యుడా, నీ వెవడవైనను సరే నిరుత్తరుడవై యున్నావు. దేని విషయములో ఎదుటి వానికి తీర్పు తీర్చుచున్నావో దాని విషయములో నీవే నేరస్థుడవని తీర్పు తీర్చుకొనుచున్నావు. ఏలయనగా తీర్పు తీర్చు నీవును అట్టి కార్యములనే చేయుచున్నావు కావా? అట్టి కార్యములు చేయువారి మీద దేవుని తీర్పు సత్యమును అనుసరించినదే అని యెరుగుదుము. అట్టి కార్యములు చేయువారికి తీర్పు తీర్చుచు వాటినే చేయుచున్న మనుష్యుడా, నీవు దేవుని తీర్పు

తప్పించుకొందువని అనుకొందువా? లేదా దేవుని అనుగ్రహము మారు మనస్సు పొందుటకు నిన్ను ప్రేమించుచున్నదని యెరుగక, ఆయన అనుగ్రహైశ్వర్యమును సహనమును దీర్ఘశాంతమును తృణీకరించుదువా? నీ కాఠిన్యమును, మార్పు పొందని నీ హృదయమును అనుసరించి, ఉగ్రత దినమందు, అనగా దేవుని న్యాయమైన తీర్పు బయలు పరచబడు దినమందు నీకు నీవే ఉగ్రతను సమకూర్చు కొనుచున్నావు. ఆయన ప్రతి వానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును. సత్క్రియను ఓపికగా చేయుచు, మహిమను ఘనతను అక్షయతను వెదకువారికి నిత్యజీవము నిచ్చును. అయితే భేదములు పుట్టించి, సత్యమునకు లోబడక దుర్నీతికి లోబడువారి మీదికి దేవుని ఉగ్రతయు రౌద్రమును వచ్చును. దుష్కార్యము చేయు ప్రతి మనుష్యుని ఆత్మకు, మొదట యూదునికి గ్రీసు దేశస్థునికి కూడ, శ్రమయు వేదనయు కలుగును. సత్క్రియ చేయు ప్రతివానికి, మొదట యూదునికి గ్రీసు దేశస్థునికి కూడ, మహిమయు ఘనతయు సమాధానమును కలుగును" రోమా. 2:1-10

అట్లయిన యెడల జగత్తుపునాది వేయబడినది మొదలుకొని ఆయన అనేక పర్యాయములు శ్రమపడవలసివచ్చును. అయితే ఆయు యుగముల సమాప్తియందు తన్నుతానే బలిగా అర్పించుకొనుట వలన మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింపబడెను. ఆ తరువాత తీర్పు జరుగును. ఆలాగుననే క్రీస్తు కూడ అనేకుల పాపములను భరించుటకు ఒక్కసారే అర్పింబడి, తనకొరకు కనిపెట్టుకొని యుండువారి రక్షణ నిమిత్తము పాపములేకుండ రెండవసారి ప్రత్యక్షమగును" హెబ్రీ. 9:26-28

అంత్యదినమున ఏమి జరుగుతుంది: క్రీస్తు యొక్క రెండవ రాకడను గూర్చి లేఖనములు మనకు చెప్పు సంగతులను గూర్చి పరిశీలించుదాం.

1.ప్రభువు ప్రత్యక్షమగును : "ఆర్భాటముతోను ప్రధాన దూత శబ్దముతోను, దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు" 2 థెస్స. 4:16. ఆ దినము ఎప్పుడు వచ్చునో, అప్పుడు భూమి మీద ఉన్న మనుష్యులందరు ఆ స్వరమును విందురు మరియు రెప్పపాటులో మనమందరము కొనిపోబడుదుము.

2. చనిపోయినవారు లేచెదరు : "బూర మ్రోగును; అప్పుడు మృతులు అక్షయముగా లేపబడుదురు, మనము మార్పుపొందుదము." 1 కొరింథి. 15:52. యేసు మరల వచ్చునప్పుడు అప్పటి వరకు చనిపోయినవారు సమాధులలో నుండి లేచెదరు.

3. సజీవులైనవారు మార్పుపొందుదురు : "మనమందరము నిద్రించముగాని నిమిషములో, ఒక రెప్పపాటున, కడబూర మ్రోగగానే మనమందరము మార్పు పొందుదుము" 1 కొరింథి. 15:51. మూడు విషయములు వరుసగా అందరు ఎరుగునట్లు జరుగును.

ఎ. ఒక భూర ధ్వని

బి. ప్రధాన దూత స్వరము

సి. అప్పటి వరకు మరణించినవారు లేచును మరియు బ్రతికినవారు మార్పు పొందును.

4. వేరుపరచు కార్యము - తీర్పు: "అప్పుడు సమస్త జనులు ఆయన యెదుట పోగు చేయబడుదురు; గొల్లవాడు మేకలలో నుండి గొఱ్ఱెలను వేరు పరచునట్లు, ఆయన వారిని వేరుపరచి, . . ." మత్తయి 25:32.

5. నీతిమంతులకు స్వాస్థ్యము ఇవ్వబడును: " అప్పుడు రాజు తన కుడివైపున ఉన్నవారిని చూచి - నా తండ్రి చేత ఆశీర్వదించబడిన వారలారా, రండి; లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి" మత్తయి 25:34.

6. అవిధేయులను గూర్చిన మాట : "అప్పుడాయన ఎడమవైపున ఉండువారిని చూచి - శపించబడినవారలారా నన్ను విడచి అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్నిలోనికి పోవుడి" మత్తయి 25:41. ప్రత్యక్షత చూసిన తరువాత యోహాను ఈలాగు చెప్పుచున్నాడు, "మరియు గొప్పవారేమి, కొద్దివారేమి, మృతులైనవారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడి యుండుట చూచితిని . . . . తమ క్రియలు చొప్పున మృతులు తీర్పు పొందిరి" ప్రకటన 20:12

7. భూలోకము నాశనమగుట : ". . . ఆ దినమము ఆకాశములు మహా ధ్వనితో గతించిపోవును, పంచ భూతములు మిక్కటమైన వేండ్రముతో లయమై

పోవును, భూమియు దానిమీదనున్న కృత్యములును కాలిపోవును " 2 పేతురు 3:10. (అంతరిక్షము, పక్షులు, మేఘములు, ఆకాశము, సూర్యచంద్ర నక్షత్రములు మొదలైనవి లయమగును)

భూమి మీద కాలము ముగించబడును. ఇప్పటికే రక్షణ అను దేవుని బహుమానమును పొందుటకు ఆలస్యమైనది. కావున ఇప్పుడే దేవునిని నమ్ముకొనుము. 'నేడే రక్షణ దినము'.

ప్రశ్నలు :

1. తీర్పు దినమున క్రైస్తవులకు ఒక ఉత్తవాది లేదా న్యాయవాది క్రీస్తు ఉన్నాడు మరియు వీరు బాప్తిస్మము ద్వారా క్రీస్తు రక్తములో తమ పాపములను శుద్ధిచేసుకున్నాడని చెప్పబడును.

   a. ............. అవును b. ............. కాదు

2. క్రీస్తు యొక్క ఆహ్వానమును తిరస్కరించిన వారినందరిని, సాతాను దాని దూతలు వారితో చేర్చుకొనుటకు ఆహ్వానించును

   a. ............. అవును b. ............. కాదు

3. దేవుడు తమ స్వరూపముతో మానవుని చేసి, దేవుడు చేసిన వాటన్నిటిలో నిత్యశక్తిని మరియు దేవత్వమును స్పష్టముగా దృశ్యపరచి వారికి అవకాశం లేకుండా చేసెను.

   a. ............. అవును b. ............. కాదు

4. క్రీస్తు వచ్చునప్పుడు భూలోకమునకు తన దూతలను పంపి భక్తిహీనులను తన రాజ్యములో నుండి వేరు చేసి మరియు మండే గుండములో వేయును

   a. ............. అవును b. ............. కాదు

5. మండే గుండము లేదా నిత్యనరకము అపవాదికి దాని దూతల కొరకు ఏర్పరచబడినది.

   a. ............. అవును b. ............. కాదు